## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం




సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ ఎస్. విలాస్




ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 13 సెప్టెంబర్ 2026 పేజీలు : 8


## గణపతి నవరాత్రి ఉత్సవాలను సమిష్టి కృషితో విజయవంతం చేద్దాం

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలుపాటించాలి

గణపతి మండపాలన్నీ ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్, జియోట్యాగింగ్ చేయాలి








## ఆలయ పవిత్రతకు చెత్తా చెదారం మచ్చ

భక్తులతో నిత్యం సందడే..

అయినా పరిసరాల్లో అపరిశుభ్రత

'హే హనుమాన్... ఇదేమిటయ్యా ఈ పరిస్థితి?'

బోర్డు ఉంది.. జరిమానా లేదు! సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



## గుంతల రోడ్డుపై ప్రాణాలు అరచేతిలో!

వర్షాకాలంలో ప్రయాణికులకు నరకయాతన..

ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి

మరమ్మతులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం

సీపీఎం నేత దుర్గం దినకర్

## అధిక బొగ్గు ఉత్పత్తికి సవరించిన లక్ష్యాల మేరకు ఓబీ తొలగించాలి

రోజుకి ఆఫ్‌లోడింగ్ ద్వారా 12.1 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపే లక్ష్యం

అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి దిశానిర్దేశం



## నిరుపేద కుటుంబానికి అండగా-- మంచిర్యాల ఎమ్మెల్యే సాగరన్న



మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని మియాపూర్‌కు చెందిన యు. సూర్య కుటుంబానికి మంచిర్యాల ఎమ్మెల్యే సాగరన్న అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల విలువైన ఎల్ఓసీని వారి కుటుంబ సభ్యులకు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు అందజేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## డీజేలకు అనుమతి లేదు



రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12: గణేష్ నవరాత్రుల సందర్భంగా డీజే ఆపరేటర్లకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉత్సవాల సమయంలో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఎస్ఐ జె. శ్రీధర్ స్పష్టం చేశారు. అధిక శబ్దంతో డీజేలు నిర్వహించి ప్రజలు, విద్యార్థులు, వృద్ధులకు ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే సంబంధిత నిర్వాహకులు, ఆపరేటర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ధళితులను కించపరిచిన బి ఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలి

**సాత్నాల లో కాంగ్రెస్ నాయకుల ధర్నా, నిరసన**



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి) దళితులను కించపరిచిన బిఆర్ఎస్ నాయకుల పై తక్షనమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివా స్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు నరేష్ జాదవ్ ఆదేశాల మేరకు సాత్నాల మండల కేంద్రంలో తెలంగాణ శాసన సభాపతి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్సీ తాత మధు దళితుల ఆత్మ గౌరవంను కించపరచడం వంటి వాక్యాలను ఖండిస్తూ సాత్నాల మండల కేంద్రంలో నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు.ఈకార్యక్రమంలో నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, సోయం అవినాష్, పెందూర్ మోహన్, మండల అధ్యక్షు దు బాపురావు, సర్పంచ్‌లు వేణుగోపాల్ రెడ్డి, ఇస్తారీ మాజీ ఎంపీటీసీ భూమన్న ఉప సర్పంచ్‌లు గౌతమ్ రెడ్డి ,సోయం తులసీరాం, నౌషీర్ పార్టీ కార్యకర్తలు విఠల్, శంకర్, నరేష్, దినేశ్, తదితరులు పాల్గొనారు.

## అక్కపెల్లిగూడ టీచర్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



జన్నారం,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి)జన్నారం మండలంలోని అక్కపెల్లిగూడ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అంకం కరుణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు – 2026 గా ఎంపికయ్యారు. విద్యార్థులకు అందించిన విశిష్ట సేవలు, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల నమోదు పెంపుదలకు చేసిన కృషికి గాను ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. వినూత్న బోధనా పద్ధతులు, డిజిటల్ తరగతుల నిర్వహణలో ఆమె ప్రతిభ కనబరిచారు. జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య ల చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ బి.రాజేందర్, కాంప్లెక్స్ హెచ్ఎం ఎన్.విజయ్ కుమార్, పీఆర్టీయూ అధ్యక్ష కార్యదర్శులు కట్ట రాజమౌళి, అనుముల రాజన్నలు ఆమెను అభినందించారు. ఈ అవార్డు బాధ్యతను మరింత పెంచిందని, నాణ్యమైన విద్యను అందించడమే తన లక్ష్యమని అంకం కరుణ తెలిపారు.

## సింగరేణిలో అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలి




మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): సింగరేణి సంస్థలో గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల కాలపరిమితి ఈ నెల 8వ తేదీతో ముగిసిన నేపథ్యంలో అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్‌కు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసినందున సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలను సమానంగా పరిగణించి, సమాన హోదా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పెట్టం లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీలు పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శులు గొర్ల సంతోష్, సాదుల భాస్కర్, వెంగల కుమారస్వామి, బుస్స రమేష్ పాల్గొన్నారు. అదేవిధంగా ఏరియా నాయకులు జగదీశ్, తిరుపతి రావు, సముద్రాల అన్వేష్, ఫిట్ కార్యదర్శులు గడ్డం మల్లన్న, దర్ని దేవేందర్, వెంకటరెడ్డి, రవి కుమార్, గడ్డం సుధాకర్, రాజేంద్ర ప్రసాద్, దేవేందర్ రెడ్డి, సల్మాన్, వంశీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల పోరాట వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు తోట శ్రీనివాస్ పటేల్, వైస్ చైర్మన్ కొల్లకుంట నాగరాజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్‌క్లబ్‌లో వారు మీడియాతో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని కోరారు. బీసీ మహిళలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతో పాటు సబ్సిడీ రుణాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు పెండింగ్ ఫీజులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడాన్ని వారు తీవ్రంగా నిరసించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.బీసీలు తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని, విద్య ద్వారానే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. బీసీల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి బీసీ హక్కుల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, రోహిత్, కౌటం రమేష్, రాజు బెస్త, నాగరాజు వడ్డేపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలే ఏచూరికి నిజమైన నివాళి

**ఏచూరి ఆశయాల సాధనకు ఉద్యమించాలి: దుర్గం దినకర్**




ఆసిఫాబాద్, సెప్టెంబరు 12 ప్రజా జ్యోతి సీతారాం ఏచూరి ఆశయాలను సాధించేందుకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం సీపీఎం ఆధ్వర్యంలో ఏచూరి రెండో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. దినకర్ మాట్లాడుతూ.. విద్యార్థి ఉద్యమం నుంచి సీపీఎం జాతీయ కార్యదర్శి స్థాయికి ఎదిగిన ఏచూరి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడారని తెలిపారు. రాజ్యసభలో ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారని పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడంతోపాటు దేశంలోని వామపక్ష పార్టీల ఐక్యతకు కృషి చేశారని అన్నారు. ఏచూరి రాజకీయ, ప్రజా ఉద్యమ స్ఫూర్తిని నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన చట్టసభల్లో వ్యక్తిగత విమర్శలు, దూషణలతో అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని దినకర్ విమర్శించారు. ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు వెంటనే నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత బియ్యంతోపాటు 14 రకాల నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం పోరాడినప్పుడే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని దినకర్ అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పవిత్రతకు చెత్తాచెదారం మచ్చ

**భక్తులతో నిత్యం సందడే.. అయినా పరిసరాల్లో అపరిశుభ్రత**

**'హే హనుమాన్... ఇదేమిటయ్యా ఈ పరిస్థితి?'**

**బోర్డు ఉంది.. జరిమానా లేదు! సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**







**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని రాంనగర్‌లో గోదావరిఖని ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ వీర హనుమాన్ ఆలయం చుట్టూ అపరిశుభ్రత నెలకొనడం భక్తులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. నిత్యం భక్తులతో సందడిగా ఉండే ఈ పవిత్ర ఆలయ పరిసరాల్లో గుర్తుతెలియని వ్యక్తులు ప్రతిరోజూ చెత్తాచెదారం వేస్తుండటంతో ఆలయ పవిత్రత దెబ్బతింటోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలిథిన్ కవర్లు, నూనె డబ్బాలు, ఇతర వ్యర్థాలు ఆలయం చుట్టూ పేరుకుపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఆలయ పవిత్రతకు చెత్తాచెదారం మచ్చ..........**

ఆలయం అంటే భక్తులకు అత్యంత పవిత్రమైన ప్రదేశం. అలాంటి ఆలయం పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలి. అయితే శ్రీ వీర హనుమాన్ ఆలయం చుట్టూ చెత్తాచెదారం పేరుకుపోవడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఆలయ పరిసరాల దుస్థితి తీవ్ర మనస్తాపాన్ని కలిగిస్తోంది. ఆలయ పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భక్తితో ఆలయానికి వచ్చే వారు కనీస పరిశుభ్రతను కూడా పాటించాల్సిన అవసరం ఉందని భక్తులు సూచిస్తున్నారు.

**భక్తులతో నిత్యం సందడే......**

రాంనగర్‌లోని శ్రీ వీర హనుమాన్ ఆలయానికి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా మంగళ, ఆదివారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. శ్రావణ మాసం, వినాయక చవితి, ఉగాది వంటి ముఖ్యమైన పర్వదినాల్లో ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది.గోదావరిఖని ప్రధాన రహదారి పక్కనే ఆలయం ఉండటంతో అటుగా వెళ్లే పలువురు కూడా స్వామివారిని దర్శించుకుంటుంటారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఆలయం చుట్టూ మాత్రం చెత్తాచెదారం కనిపించడం భక్తులకు బాధ కలిగిస్తోంది.

**'హే హనుమాన్... ఇదేమిటయ్యా ఈ పరిస్థితి?'......**

'హే హనుమాన్... ఇదేమిటయ్యా ఈ పరిస్థితి?' అంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించే వారు ఆలయ పవిత్రతను కూడా కాపాడాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఆలయం చుట్టూ చెత్త వేయడం వల్ల అపరిశుభ్రతతో పాటు దుర్వాసన, దోమలు, ఇతర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు. కనీసం దేవాలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకుని అయినా చెత్తను ఇక్కడ పడవేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బోర్డు ఉంది.. జరిమానా లేదు!...........**

ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరిస్తూ బోర్డు కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ కొందరు ఆ బోర్డును పట్టించుకోకుండా చెత్తను పడవేస్తున్నారని భక్తులు చెబుతున్నారు. హెచ్చరిక బోర్డు ఉన్నా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు లేకపోతే ఆ బోర్డు కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోతుందని వారు అంటున్నారు. చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరుతున్నారు.

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.............**

ఆలయం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చెత్త వేస్తున్న వారిని గుర్తించడం సులభమవుతుందని భక్తులు సూచిస్తున్నారు. సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేసి, చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధించాలని కోరుతున్నారు. అదేవిధంగా ఆలయం చుట్టూ క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు నిర్వహించి, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

**డివిజన్ కార్పొరేటర్ స్పందించాలి.......**

ఈ సమస్యపై సంబంధిత డివిజన్ కార్పొరేటర్ కూడా ప్రత్యేకంగా స్పందించాల్సిన అవసరం ఉందని భక్తులు కోరుతున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లో ఉన్న పవిత్రమైన శ్రీ వీర హనుమాన్ ఆలయ పరిసరాల్లో ఇటువంటి పరిస్థితి నెలకొనకుండా చూడటం కార్పొరేటర్‌గా తన బాధ్యతగా భావించాలని అంటున్నారు. ఆలయ పవిత్రతను కాపాడేందుకు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆలయం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం, పారిశుధ్య చర్యలు చేపట్టించడం, చెత్త వేసే వారిపై జరిమానాలు విధించేలా చూడాలని భక్తులు కోరుతున్నారు. డివిజన్ కార్పొరేటర్ స్వయంగా ఆలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలయ పవిత్రతను కాపాడే విషయంలో స్థానిక ప్రజాప్రతినిధి ముందుండి చర్యలు తీసుకుంటే భక్తుల్లో మరింత విశ్వాసం ఏర్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల దృష్టికి తీసుకెళ్లినా..**

ఆలయ పరిసరాల్లో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను పలుమార్లు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత పారిశుధ్య అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సారించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పట్టణంలోని ముఖ్యమైన రహదారి పక్కన, నిత్యం వందలాది మంది భక్తులు సందర్శించే ఆలయం వద్ద ఇటువంటి పరిస్థితి కొనసాగడం మంచిది కాదని అంటున్నారు.

**పరిశుభ్రతతో మరింత ఆధ్యాత్మిక వాతావరణం....**

ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు ఆలయ అందం కూడా పెరుగుతుంది. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రశాంతమైన, పవిత్రమైన వాతావరణం కల్పించడం ఆలయ నిర్వాహకులు, మున్సిపల్ అధికారులు, డివిజన్ కార్పొరేటర్, స్థానికులు, భక్తుల సమిష్టి బాధ్యతగా మారాలి. ఆలయం వద్దకు వచ్చే ప్రతి ఒక్కరూ చెత్తను అక్కడక్కడ వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలి. అదే సమయంలో చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉంది. ఇప్పటికైనా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కమిషనర్, సంబంధిత డివిజన్ కార్పొరేటర్, పారిశుధ్య అధికారులు స్పందించి శ్రీ వీర హనుమాన్ ఆలయ పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చెత్త వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆంజనేయ భక్తులు కోరుతున్నారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ.. భక్తుల మనోభావాలను గౌరవిస్తూ.. శ్రీ వీర హనుమాన్ ఆలయాన్ని పరిశుభ్రతకు, ఆధ్యాత్మికతకు నిలయంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, డివిజన్ కార్పొరేటర్ ఇప్పటికైనా చొరవ చూపుతారా? అన్నది వేచి చూడాల్సిందే.

## గోమాతకు జాతీయ మాత హోదా కల్పించాలి

**గో సమ్మాన్ అభియాన్‌కు ప్రజలంతా మద్దతివ్వాలి**

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 12 ప్రజా జ్యోతి** గోమాతకు జాతీయ మాత హోదా కల్పించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా కొనసాగుతున్న గో సమ్మాన్ అభియాన్‌కు ప్రజలు పెద్దఎత్తున మద్దతు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర జిల్లా ఇన్‌చార్జి సంకాదిక్ దాస్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అభియాన్ మూడో దశలో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గోప్రేమికుల సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. డిసెంబరు 17న భాగ్యనగర్‌లో నిర్వహించే కార్యక్రమంలో మధ్యాహ్నం 12 నుంచి 1.15 గంటల వరకు 'శ్రీరామ్ జయ జయ రామ్' మహామంత్ర జపం నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం జిల్లాలో తహసీల్, పంచాయతీ స్థాయిలో సేకరించిన గోప్రేమికుల సంతకాలను ముఖ్య కార్యదర్శికి సమర్పిస్తామని వెల్లడించారు.గోమాతకు జాతీయ మాత హోదా కల్పించే ఉద్యమంపై ప్రజల్లో అవగాహన పెంచడమే పత్రికా సమావేశం ఉద్దేశమని పేర్కొన్నారు. ఆదివారం బ్రహ్మనవాడ కేశవనాథ ఆలయం వద్ద నిర్వహించే కార్యక్రమానికి జిల్లాలోని గోభక్తులు, గోప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. 'గోమాతను గౌరవిద్దాం.. జాతీయ మాత హోదా కోసం ఉద్యమిద్దాం' అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో హిందూ సమాజం బ్రహ్మనవాడ అధ్యక్షుడు మసాదే రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఖాండ్రే విశాల్, హిందూ సమాజ యువత అధ్యక్షుడు ప్రవీణ్ దేశ్ముఖ్, జనకాపూర్ గోశాల అధ్యక్షుడు గంగిశెట్టి వేణుగోపాల్, ఒరగంటి శ్రవణ్, గుర్రాల వెంకన్న, ఎదులవాడ గణేష్ తదితర గోభక్తులు, గోప్రేమికులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందచేత



జన్నారం,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి) జన్నారం మండలానికి చెందిన చిట్యాల భీమేష్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో,ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఆ కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 5 వేలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి, సభ్యులు చిట్యాల రాజు, చిట్యాల శేఖర్, గుమ్ముల లింగేశ్వర్, గుమ్ముల గంగన్న, సుందిల్ల రాజన్న, ఎర్రోళ్ల ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పౌరులు బంకమట్టి వినాయకుడినే పూజించాలి

### మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్



మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): వినాయక చవితి పండుగ సందర్భంగా మంచిర్యాల పట్టణ ప్రజలు పర్యావరణ చట్టాలు, ప్రభుత్వ నిబంధనలను గౌరవిస్తూ బంకమట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్ కోరారు. శనివారం ప్రకృతి మిత్ర తెలంగాణ సభ్యులతో కలిసి బంకమట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు కలుషితమై, నీటిలోని జీవరాశులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విగ్రహం పరిమాణంతో సంబంధం లేకుండా బంకమట్టి వినాయకుడిని పూజించి ప్రకృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బంకమట్టి వినాయక విగ్రహాన్ని ఆకుపచ్చని ఆకులు, పూలతో అలంకరించి ప్రజలకు పర్యావరణహిత వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి మిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు, తెలంగాణ ప్రభుత్వ వాల్టా అథారిటీ సెనేట్ సభ్యులు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ పీఓపీ విగ్రహాలను పూజించి నిమజ్జనం చేసిన అనంతరం అవి నీటిలో కొన్ని నెలల పాటు అవక్షేపాలుగా ఉండిపోతాయని తెలిపారు. దీంతో నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి అనేక జలచరాలు, ఆ నీటిని తాగే మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగల పరమార్థం ప్రకృతి రక్షణలోనూ ఉందని, ప్రకృతికి నష్టం కలిగించే చర్యలకు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. కుమ్మరి కులస్తులు, కళాకారులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని కొనుగోలు చేసి పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయ కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి మిత్ర తెలంగాణ ముఖ్య బాధ్యులు మోతె శరత్, గుండేటి సుధీర్, క్యాతం రాజేష్, బోయినపల్లి రాజశేఖర్ తదితర ప్రకృతి మిత్రులు పాల్గొన్నారు.

## కష్టపడితేనే సమాజంలో గుర్తింపు: దండేపల్లి హెచ్‌ఎం సంగర్ష్ రాజేశ్వరరావు



దండేపల్లి (ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 12: ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేసి కష్టపడితేనే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని దండేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) సంగర్ష్ రాజేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన దండేపల్లి ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు అప్పాల మనోహర్‌ను శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రతి ఉపాధ్యాయుడు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తేనే సమాజంలో, విద్యార్థుల తల్లిదండ్రుల్లో గౌరవం పెరుగుతుందని, అందరూ ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రమోద్, రమేష్, లచ్చన్న, రామ్మోహన్ రావు, సత్యనారాయణ, తిరుపతి, రవీందర్, నరసింహులు, సృజన, ఫ్రాన్సిస్, వెంకటలక్ష్మి, రవి, సీఆర్‌పీ నరసయ్యలతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగు పాము పై ముంగిస దాడి,నాగు పాము ముంగిస మధ్య జరిగిన హోరాహోరీ పోరాటం

**ముంగిస పదేపదే నాగుపాము తలను కొరకడంతో తీవ్రంగా గాయపడిన నాగు పాము**

**ఫెన్సింగ్ వైర్లలో చిక్కుకున్న పామును రక్షించేందుకు స్థానికుల ప్రయత్నం:**

**ముంగిస, నాగుపాము మధ్య జరిగిన యుద్ధ దృశ్యాన్ని మొబైల్ ఫోన్ లో చిత్రీకరించిన గ్రామస్తులు:**



సెప్టెంబర్12,సిర్పూర్- టి ప్రజాజ్యోతి:నియోజక వర్గ ప్రతినిధి: కబీర్ అహ్మద్: కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని బెజ్జూరు మండలం నాగులై గ్రామంలో నాగుపాము పై ముంగిస దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది, నాకు పాము,ముంగిస మధ్య జరిగిన హోదా యుద్ధ పోరాటంలో ముంగిస పదే పదే నాగు పాము తలను కోరడంతో నాగుపాము తీవ్రంగా గాయపడింది. నాగు పామును రక్షించేందుకు స్థానికులు ప్రయత్నం చేయగా పాము ఫెన్సింగ్ వైర్లలో చిక్కుకుంది. మూవీస్ ఆ నాకు పాము మధ్య జరిగిన యుద్ధ పోరాటా దృశ్యాన్ని గ్రామస్తులు తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు.

## కుల వివక్షకు స్వస్తి పలకాలి

**స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు: ఎమ్మార్పీఎస్ నాయకులు**



తిర్యాణి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ నేత తాత మధు రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం తిర్యాణి మండల కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుల్లూరి శ్యామ్, మాట్లాడుతూ కుల వివక్షను విడనాడాలని, ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.ఎర్రబెల్లి ఫామ్‌హౌస్ వద్ద దళితులు దండోరా నిర్వహించిన సమయంలో పశువుల పేడతో నీళ్లు చల్లి శుద్ధి చేయడం వంటి ఘటనలు కుల వివక్షకు నిదర్శనమని పేర్కొన్నారు. సమాజంలో కుల వివక్షకు తావులేకుండా అన్ని వర్గాలను సమానంగా చూడాలని కోరారు. కుల వివక్ష పూర్తిగా అంతరించి, సమానత్వం నెలకొన్నప్పుడే సమాజం, –దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ షేర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు చిలక లక్ష్మణ్, ఆయాళ్ల మల్లేష్, జిల్లా నాయకులు కరిగంటి బాపు, మెరుగు వెంకటేశం, గద్దల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సింగరేణి కట్టుబడి ఉన్నది

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**వినాయక చవితి సందర్భంగా శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో విత్తన మట్టి గణపతుల పంపిణీ**



మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కు సింగరేణి కట్టుబడి ఉన్నదని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ స్పష్టం చేశారు. వినాయక చవితిని పురస్కరించుకుని శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో శనివారం విత్తన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులు, సిబ్బందికి విత్తన మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణహిత వినాయక చవితిలో భాగంగా ఉద్యోగులకు మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నీటి కాలుష్య నివారణతో పాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు . ప్రతి గణపతి విగ్రహంలో ఒక విత్తనం ఉండేలా రూపొందించామని, పూజ అనంతరం విగ్రహాన్ని ఇంటి ప్రాంగణంలోనే నీటితో తడిపితే అందులోని విత్తనం మొలకెత్తి మొక్కగా ఎదుగుతుందని తెలిపారు. ప్రతి ఇంట్లో ఒక్కో మట్టి గణపతి ఒక్కో చెట్టుగా ఎదగాలని జీఎం ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో అన్ని ఏరియాల్లో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వేలాది రూపాయల వ్యయంతో వేలాది విత్తన మట్టి గణపతులను ఉద్యోగులకు పంపిణీ చేస్తున్నట్లు జీఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి పద్మ, ఎన్విరాన్‌మెంటల్ ఆఫీసర్ మురళి, లా ఆఫీసర్ మల్లేష్, ఫిట్ సెక్రటరీ సందీప్, ఇతర అధికారులు, జీఎం కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక బొగ్గు ఉత్పత్తికి సవరించిన లక్ష్యాల మేరకు ఓబీ తొలగించాలి

## రోజుకి ఆఫ్‌లోడింగ్ ద్వారా 12.1 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగింపే లక్ష్యం

## అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి దిశానిర్దేశం

**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అనుగుణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేయాల్సి ఉన్నందున, సవరించిన ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలను రోజువారీగా సాధించాలని సింగరేణి సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. శనివారం సింగరేణి భవన్‌లో సంస్థవ్యాప్తంగా 15 ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులు చేపడుతున్న 19 ఆఫ్‌లోడింగ్ సంస్థల పనితీరుపై సమీక్షా సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి సంస్థ తన వంతుగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గును సరఫరా చేసేందుకు ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. దీనికి అనుగుణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో సవరించిన ఓబీ తొలగింపు లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 1,205 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని నిర్దేశించగా, 101 శాతం సాధించి 1,221 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించినట్లు తెలిపారు. అయితే 19 ఆఫ్‌లోడింగ్ సంస్థల్లో ఆగస్టు నెలాఖరు వరకు కేవలం 8 సంస్థలు మాత్రమే 100 శాతం లక్ష్యాలను సాధించాయని, మిగిలిన సంస్థలు కూడా పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను సాధించాలని సూచించారు. సెప్టెంబర్ నెలకు రోజువారీ ఓబీ తొలగింపు లక్ష్యం తొలుత 7.28 లక్షల క్యూబిక్ మీటర్లుగా నిర్ణయించినప్పటికీ, పెరుగుతున్న బొగ్గు డిమాండ్‌కు అనుగుణంగా దానిని 12.1 లక్షల క్యూబిక్ మీటర్లకు పెంచినట్లు సీఎండీ వెల్లడించారు. ఈ సవరించిన లక్ష్యాన్ని ప్రతిరోజూ సాధించేలా అధికారులు, ఆఫ్‌లోడింగ్ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జేవీఆర్ ఓసీ, మణుగూరు ఓసీ, జీడీకే ఓసీ, ఆర్జీ ఓసీ–3, ఆర్జీ ఓసీ–2, కేటీకే ఓసీ–2, శ్రీరాంపూర్ ఓసీలలో ఓబీ తొలగింపు పనులు చేపడుతున్న కొన్ని ఆఫ్‌లోడింగ్ సంస్థలు లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నాయని పేర్కొన్న సీఎండీ, పెండింగ్ లక్ష్యాలను పూర్తి చేయడంతో పాటు తాజాగా నిర్దేశించిన లక్ష్యాలను కూడా సాధించాలని స్పష్టం చేశారు. ప్రతి ఆఫ్‌లోడింగ్ సంస్థ ఎన్ని షవల్స్, ఎన్ని డంపర్లు వినియోగిస్తోంది? నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ఇంకా ఎన్ని యంత్రాలు అవసరం? అనే అంశాలపై సమావేశంలో లోతుగా సమీక్షించారు. కొత్త ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించిన




ఓబీ తొలగింపు ఆఫ్‌లోడింగ్ టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్‌తో పాటు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.


# ఎస్‌సీసీఎల్‌లో కొత్త ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలి

### రెండేళ్ల పదవీకాలం పూర్తయినందున ఎన్నికలు చేపట్టాలి

### ఎన్నికలు జరిగే వరకు అన్ని యూనియన్లకు సమాన హోదా కల్పించాలి

### టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి

**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో రెండేళ్ల పదవీకాలం పూర్తయినందున వెంటనే నూతన ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అన్ని ఏరియాల సింగరేణి జనరల్ మేనేజర్ లకు లేఖలు రాశారు. ఎస్‌సీసీఎల్‌లో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు 27,డిసెంబర్ ,2023న సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించారని, అదే రోజు ఎన్నికల ఫలితాలతో పాటు గుర్తింపు పొందిన యూనియన్ హోదాను డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), హైదరాబాద్ ప్రకటించారని లేఖలో పేర్కొన్నారు. అయితే ఎన్నికల ఫలితాలు 27, డిసెంబర్, 2023న ప్రకటించినప్పటికీ, ఎన్నికైన యూనియన్లకు అంతర్గత యూనియన్ వ్యవహారాలపై ప్రాతినిధ్య/గుర్తింపు పొందిన యూనియన్ హోదాకు సంబంధించిన లేఖలు 9,సెప్టెంబర్ ,2024న అందాయని తెలిపారు. ఈ నేపథ్యంలో 27,డిసెంబర్, 2023న జరిగిన ఎన్నికలకు రెండేళ్లు దాటిపోయాయని, గుర్తింపు పొందిన యూనియన్ హోదా లేఖ అందిన తేదీ నుంచి లెక్కించినా రెండేళ్ల కాలపరిమితి 8,సెప్టెంబర్ ,2026తో పూర్తయిందని స్పష్టం చేశారు. కాబట్టి ఎస్‌సీసీఎల్‌లో ప్రజాస్వామ్య, పారదర్శక విధానాన్ని కొనసాగించేందుకు వీలైనంత త్వరగా కొత్త ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. అలాగే కొత్త ఎన్నికలు నిర్వహించి ఫలితాలు ప్రకటించే వరకు ఎస్‌సీసీఎల్‌లో పనిచేస్తున్న అన్ని ట్రేడ్ యూనియన్లకు సమాన హోదా కల్పించాలని టీబీజీకేఎస్ తరపున విజ్ఞప్తి చేశారు . దీనివల్ల ఉద్యోగుల ప్రాతినిధ్యానికి న్యాయమైన, సమాన అవకాశాలు లభిస్తాయని తెలిపారు .ఈ లేఖను ప్రతిని ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పీఏ అండ్ డబ్ల్యూ)కు కూడా పంపించారు.



TELANGANA BOGGU GANI KARMIKA SANGAM

Sri Koppula Eshwar

Miriyala Raj Reddy | Kapu Krishna | K.Surender Reddy | M.Ramamurthy

Date: 18..09.2026

To
The General Manager, SRIRAMPUR Area.

Sir,

Sub: Trade Union Elections in SCCL – Completion of two years' tenure – Request to conduct fresh Trade Union Elections and to extend equal status to all Trade Unions until conduct of elections– Reg.

*****

It is to submit that Trade Union Elections in SCCL were conducted through Secret Ballot on 27.12.2023, and the election results, including the Recognized/ Representative Union status, were announced on the same day by the O/o Dy. CLC (C), Hyderabad. However, it is pertinent to submit that, though the election results were announced on 27.12.2023, the elected unions received the Representative/ Recognized Union Status letters on 09.09.2024 on their internal Union issues.

In this regard, it is to submit that more than two years have elapsed since the date of the Trade Union Elections held on 27.12.2023. Further, the two-year period reckoned from the date of receipt of the Recognized Union Status letter is also completed on 08.09.2026.

In view of the above and in the interest of maintaining a democratic and transparent system of trade union representation in SCCL, it is requested that your good offices may kindly advise the concerned authorities to initiate necessary action for conducting fresh Trade Union Elections in SCCL at an early date.

Further, until the fresh elections are conducted and the results are declared, equal status may please be extended to all the Trade Unions functioning in SCCL, so as to ensure a fair and equal opportunity for representation of the employees.

Thanking you,

Yours faithfully,

(MIRIYALA RAJ REDDY)
President, T.B.G.K.S.

Copy to: Director (PA&W) M/s SCCL

# గుంతల రోడ్డుపై ప్రాణాలు అరచేతిలో!

### వర్షాకాలంలో ప్రయాణికులకు నరకయాతన.. ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి

### మరమ్మతులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యం : సీపీఎం నేత దుర్గం దినకర్




**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి జిల్లా క్రైమ్ రిపోర్టర్. మున్నా ఖాన్** ఓ వైపు భారీ వర్షాలు.. మరోవైపు రోడ్డంతా ప్రమాదకర గుంతలు.. దీంతో వాంకిడి మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఎక్స్‌రోడ్ నుంచి తేజాపూర్, తేజిగూడ, ఘాట్‌జనగాం, కిరిడి, నవేగూడ, ఇందాని తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై అధ్వానంగా మారింది. వర్షం పడితే గుంతలు కనిపించవు.. గుంతల్లో పడితే ప్రాణాలు దక్కుతాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి రహదారి దుస్థితి మారకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాటి లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్నారని చెప్పా రు. ఇప్పటికే ఈ రహదారి పలువురిని ఆస్పత్రులపాలు చేయగా.. గతంలో గుంతల్లో పడి ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయని దినకర్ పేర్కొన్నారు.

**ఫిర్యాదులు ఎన్నో.. చర్యలు శూన్యం**

రహదారి దుస్థితిపై పలుమార్లు జిల్లా అధికారులకు, ప్రజాప్రతిని ధులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని దినకర్ మండిపడ్డారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రహదారిపై కనీస మరమ్మతులు చేపట్టకుండా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రమాదం జరిగి ప్రాణం పోయిన తర్వాత స్పందించడం కాదు.. ప్రమాదం జరగకముందే రహదారిని బాగుచేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యు లు కామ్రేడ్ ఎస్. విలాస్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్, 12,(ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ పోరా ట స్ఫూర్తితో ప్రజాసమస్య లపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ విలాస్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసారి గ్రామంలో ఘనంగా 78వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసారి గ్రామంలో సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు కామ్రేడ్ చిల్కా దేవిదాస్ ఆధ్వర్యంలో 78వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి సీపీఐ రా ష్ట్ర సమితి సభ్యులు కామ్రే డ్ ఎస్. విలాస్, సీపీఐ ఆది లాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ సిర్ర దేవేం దర్, సీపీఐ ఆదిలాబాద్ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ కట్ట చంద్రమౌళి హాజరయ్యారు.ఈ సందర్భంగా భీంసారి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, కామ్రేడ్స్ పండరినాథ్, రామయ్య, పార్ల విట్టల్, పూర్ణచందర్ స్మారక స్థూపాల వద్ద నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కామ్రేడ్ ఎస్. విలాస్, కామ్రేడ్ చిల్కా దేవి దాస్, కామ్రేడ్ కట్ట చంద్ర మౌళి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, పేద ప్రజ ల హక్కుల కోసం జరిగిన మహత్తర పోరాటమే తెలం గాణ సాయుధ పోరాటం అని అన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జ న్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరో చిత పోరాటంలో కమ్యూని స్టులు కీలక పాత్ర పోషించా రని తెలిపారు. 1946లో ప్రా రంభమైన తెలంగాణ సాయుధ పోరాటం వేలాది మంది రైతులు, కూలీలు, పేద ప్రజలను ఏకం చేసి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గొప్ప ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుందని అన్నారు. ఈ పోరాటంలో అనేక మంది కమ్యూనిస్టులు, రైతులు, కూలీలు, మ హిళలు తమ ప్రాణాలను సై తంత్యాగం చేశారని గుర్తు చేశారు. “దున్నేవాడికే భూమి” అనే నినాదంతో సాగిన పోరాటం ఫలితంగా లక్షలాది ఎకరాల భూమి పేద ప్రజల చేతుల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం దేశ చరిత్రలోనే ఒక గొప్ప రైతాంగ పోరాటంగా నిలిచిందని అన్నారు. ఆ పోరాట స్ఫూర్తితోనే నేటికీ సీపీఐ పేదలు,




కార్మి కులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పట్టించు కోకుండా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను అమలు చేస్తున్నాయని వారు విమర్శించారు. ప్రజలపై భారాలు మోపుతూ, పే దల సమస్యలను గాలికి వదిలేసి సంపన్నుల ఆస్తులు పెంచేందుకు ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఆరోపిం చారు. పేదలకు ఇళ్ల స్థలాలు, గృహాలు, ఉపాధి, విద్య, వైద్యం, రైతులకు గిట్టు బాటుధర, కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్ర త వంటి మౌలిక సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరి ష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన పోరాట కార్యక్రమాలు నిర్వహించడా నికి వెనుకా డబోమని ప్రభుత్వాలను హెచ్చరించారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరం విద్యార్థులు, యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కామ్రేడ్ ఎస్. విలాస్ అన్నారు. ఆ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకె ళ్లేందుకు విద్యార్థులు, యు వకులు, మహిళలు, కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు సీపీఐని బలోపేతం చేసి ప్రజా ఉద్యమాల్లో భా గస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కామ్రేడ్ గాజం గుల రాజు, సీపీఐ జిల్లా స మితి సభ్యులు కామ్రేడ్ బత్తుల గంగారెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్స్ బత్తుల రాజన్న, రామ్ రెడ్డి, సిసిలే దయానంద్, లక్ష్మి, యశోద, తుల్సి నర్సింగ్, చందా కిష్టయ్య, గంగారాం, గుండ్ల శ్రీను, ఖాళ్ళ నర్సింగ్, చంటి, మల్లేష్ తదితరులు, సీపీఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో నవ వధువు మృతి

**జూలైలోనే వివాహం.. మూడు నెలలకే విషాదం**



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** విధి వెక్కిరించింది.. జూలైలోనే పెళ్లి చేసుకుని కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన ఓ నవ వధువు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. భర్తతో కలిసి బైక్‌పై వెళ్తుండగా ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన బండే తేజస్విని (26) భర్త బండే తిరుపతితో కలిసి ఖమాన నుంచి బెల్లంపల్లి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆసిఫాబాద్‌లోని గుండి ఎక్స్‌రోడ్ ఫ్లైఓవర్‌పై బైక్ అదుపుతప్పి బోల్తాపడింది. ప్రమాదంలో తేజస్విని తీవ్రంగా గాయపడగా, వెంటనే మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి భర్త తిరుపతి బాలేపల్లి ఎంపీపీఎస్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు జూలై లోనే వివాహం జరగగా.. కొద్దికాలానికే తేజస్విని మృత్యువాత పడటంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. భార్య మృతితో తిరుపతి కన్నీరుమున్నీరయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఉపాధ్యాయులు, స్నేహితులు బంధువులు కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం

**నిరుద్యోగ సమస్యపై మిలిటెంట్ పోరాటాలు**

**ఏఐవైఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు మేస్రం భాస్కర్,మడావి గంగోత్రి**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకా శాలు కల్పించడంలో పూర్తిగా విఫల మైయ్యాయని ఏఐవైఎఫ్ రా ష్ట్ర నూతన కార్యవర్గ సభ్యు లు మేస్రం భాస్కర్, మడావి గంగోత్రి, మండిపడ్డారు. ఈ నెల 8,9,10 తేదీలలో యా దగిరిగుట్ట లో జరిగిన ఏఐ వైఎఫ్ 4వ రాష్ట్ర మహాసభ ఎన్నుకున్నరు. నూతన రాష్ట్ర ఏఐవైఎఫ్ 71మంది నూతన కౌన్సిల్, 29 మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కార్య దర్శి మేస్రం భాస్కర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రధానంగా నిరుద్యోగ సమస్యతోపాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక వాదం పరిరక్షణకై మిలిటెంట్ పోరాటాలు నిర్వ హిస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏఐవైఎఫ్ బలో పేతానికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఐ వై ఎఫ్ ఆదిలాబాద్ జిల్లా సమితి సభ్యులు కూడిమేత సరోజ, ఆడే రిషి కుమార్, విజయ్ తదితరులు పాల్గొ న్నారు.

## బంగారు, వెండి ఆభరణాల చోరీ నిందితుడి అరెస్ట్

**రూ.85,600 విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం**

**100% రికవరీ**

**క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ ఆ ధారాలతో కేసు ఛేదన**

**దొంగ వస్తువులు కొనుగోలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు**

**గుడిహత్నూర్ ఎస్సై ఎల్. శ్రీ కాంత్**



**గుడిహత్నూర్, సెప్టెంబర్ 12,( ప్రజా జ్యోతి )** గుడిహత్నూర్ మండ ల కేంద్రంలోని మహాంకాళి గల్లీలో ఓ ఇంట్లో తాళాలు పగుల గొట్టి బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసిన కేసులో ప్రధాన నిందితుడి ని గుడి హత్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 9న బాధిత రాలు దుర్వ రాధ తన భర్తతో కలిసి కూలి పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన సమ యంలో ఇంటి తాళం, లోపల ఉన్న స్టీల్ బాక్స్ తాళాలు పగుల గొట్టి ఉండటాన్ని గుర్తించారు. బాక్స్‌లో ఉన్న సుమారు రూ. 85,600 వి లువైన బంగారు, వెండి ఆభరణాలు కనిపించక పోవ డంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు లో భాగంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించి రెండు పగి లిన తాళాలను స్వాధీనం చేసుకున్నారు. క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ బ్యూరో సహ కారంతో స్టీల్ బాక్స్ తదితర వస్తువులపై ఉన్న వేలిముద్రలను సేకరించారు. సంఘట నా స్థలానికి సంబంధించిన దర్యాప్తు కొనసాగించారు. నిందితున్ని శుక్రవారం అరె స్ట్ చేయడం జరిగింది అని తెలిపారు. దొంగతనం చేసిన వస్తువులను కొనుగోలు చేసిన వ్యక్తిపై సైతం కేసు నమోదు చేసినట్లు తెలిపా రు.అరెస్ట్ చేసి న నిందితుడుఎ1) పెందూర్ మధుకర్ (21) కిషన్, డ్రైవర్, గిర్జా యి గ్రామం, బజార్‌హ త్నూర్ మండలం, ప్రస్తుతం గుడిహత్నూర్.( దొంగ) ఎ2) దహెలే సంతోష్ (46) నారాయణ, గోల్డ్‌స్మిత్, లిం గాపూర్ రోడ్, గుడిహత్నూ ర్, (దొంగ వస్తువులను కొ నుగోలు చేసిన వ్యక్తి) దర్యాప్తులో భాగంగా పోలీసులు సాంకేతిక ఆధారాలతో పాటు క్షేత్రస్థాయిలో పలు కో ణాల్లో విచారణ చేపట్టారు. నిందితుడి కదలికలను గుర్తించి, చోరీ చేసిన ఆభరణాలను గుర్తించి స్వాధీనం చే సుకున్నారు. కేసులో చోరీకి గురైన మొత్తం ఆభరణాల ను 100 శాతం రికవరీ చేసి బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు చేప ట్టారు. దొంగతనం చేసిన వస్తువులు అని తెలిసి కూడా వాటిని కొనుగోలు చేయడం లేదా విక్రయించేందుకు సహకరించడం చట్టపరంగా నేరమని, ఇలాంటి వ్యవహారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సైఎల్. శ్రీకాంత్ హెచ్చరించారు. ప్ర జలు తమ ఇళ్లకు నాణ్యమై న తాళాలు ఏర్పాటు చేసు కోవ డంతో పాటు, ఎక్కువ సమయం ఇంటికి తాళం వేసి వెళ్లాల్సి వస్తే సమీప పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# రైతుల అభిమానం చూస్తుంటే కేసీఆర్ మళ్లీ రావాలనే ఆకాంక్ష స్పష్టమవుతోంది

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** యావత్ రైతాంగం కేసీఆర్ మళ్లీరావాలని కోరుకుంటుంటే కాంగ్రెస్ నాయకులు కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరంగా ఉందని మాజీ మంత్రి జోగు రామన్న ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకొని రైతులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తమకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకోవడం తనను ఎంతగానో ఆనందపరిచిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్ర భుత్వం రైతుల కోసం చేప ట్టిన సంక్షేమ కార్యక్రమాల ను గుర్తు చేసుకుంటూ, కే సీ ఆర్, కేటీఆర్ ఫ్లెక్సీలతో బస వన్నలను అలంకరించి రైతులు తమ అభిమానాన్ని చా టుకున్నారని తెలిపారు. శనివారం మాజీ మంత్రి జోగు రామన్న కరింజా గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులు మహిళలు జోగు రామన్నని సాదరంగా ఆహ్వానించి మంగళహారతులతో ఘనస్వాగ తంపలికారు. అనంతరం అ క్కడి రైతులను ఆత్మీయంగా కలుసుకుని పలకరించా రు. పొలాల పండుగ సంద ర్భంగా "రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి" అం టూ సోషల్ మీడియాలో వైరల్ అయిన రైతులను శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామస్తులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడి, వారితో తనకున్న అను బంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేశార ని అన్నారు. దళిత కుటుం బాల ఆర్థికాభివృద్ధి కోసం దళిత బస్తీ, దళిత బంధు వంటి పథకాలను అమలు చేశా రని తెలిపారు. దళిత



కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేలా రూ.10 లక్షల దళితబంధు పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుం దని పేర్కొన్నారు. దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఎస్సీ కార్పొరే షన్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళిత బస్తీ పథకం ద్వారా కేటాయించిన భూముల్లో ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం బోర్లు వేయకపోవడం అమాను షమని విమర్శించారు. ప్రతి చేల్లకు బోరు సౌకర్యం క ల్పించేలా ప్రభుత్వంపై ఒత్తి డి తీసుకువస్తామని అన్నా రు. గత బిఆర్ఎస్ ప్రభు త్వం మంజూరు చేసిన బోర్ల ను ఇప్పటివరకు రైతులచే నులలో వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల వివక్షను వ్యవహరిస్తుం దన్నారు.రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు, రైతుబీమా, రైతు కార్మికులు, మహిళలు, విద్యార్థులకు ఇచ్చిన హామీల విషయంలో



కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని జోగు రామన్న ఆరోపించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై కాంగ్రెస్ నాయ కులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. వ్యవసాయంపై అవగాహన లేకుండా మాట్లాడ టం సరికాదని అన్నారు. వ్య వసాయంపై ఉన్న మక్కువ తోనే కేసీఆర్ తన నివాసా న్ని పంట పొలాల మధ్యని ర్మించుకున్నారని పేర్కొన్నా రు. రైతాంగానికి అండగా నిలిచిన కేసీఆర్‌పై కాంగ్రెస్ నా యకులు విమర్శలు చేయ డం కొనసాగిస్తే రానున్నరో జుల్లో రైతుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని జోగు రామన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారశెట్టి గోవర్ధన్ , ఇజ్జగిరి నారాయణ, యాసం నర్సింగరావు, మెట్టు ప్రహ్లాద్, గణేష్ యాదవ్, రామ్ రెడ్డి,మహేందర్ రెడ్డి, దేవన్న, వెంకన్న, చెన్నూరు గంగన్న, సంకపాక లక్ష్మణ్, సంకపాక శంకర్, ఇరిగోళ్ల అశోక్, ఇరిగోళ్ల సం తోష్, బిక్కి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.


# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**పెండింగ్ నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**రోజువారీ లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)**దజిల్లాలో ఓటర్ల జాబితా ప్ర త్యేక సంక్షిప్త సవరణ (సర్) ప్రక్రియను మరింత వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించా రు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తులు, ఫారాల డిస్పోజల్‌లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చే సేందుకు అధికారులు రోజు వారీ కార్యాచరణ ప్రణాళిక తో పనిచేయాలని స్పష్టంచే శారు.శనివారం తహసీల్దా ర్లు, సహాయ ఓటరు నమోదు అధికారులు (ఏఈఆర్ ఓ), సంబంధిత అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవ ర్గాల పరిధిలో మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న నో టీసుల డెలివరీ, హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారం, ఫారాల డిస్పోజల్ తదితర అంశాలపై అధికారులను వి వరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆది లాబాద్ అర్బన్ మండలం లో ఏఈఆర్వో పరిధిలో సుమారు 26 వేల నోటీసులు డెలివరీకి పెండింగ్ లో ఉండగా, ఇప్పటివరకు సుమారు 600 హియరింగ్‌లు మాత్రమే పూర్తికావడం పై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ నోటీసుల డెలివరీతో పాటు హియరింగ్‌లు, దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవం తం చేయాలని ఆదేశించారు. బోథ్ మండలంతో పాటు నియోజకవ ర్గంలోని ఇతర మండలాల్లో నూ పెండింగ్ కేసులను త్వ రితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఎస్ ఐఆర్ ప్రక్రియ కు నవంబర్ 5వ తేదీ తుదిగడువు ఉన్నందున, అందుబాటులో ఉన్న పనిదినాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ నిర్దేశిత లక్ష్యాల ను తప్పనిసరిగా సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ప్రతి రోజూ కనీసం 90 0 నోటీసులు, దరఖాస్తుల ప్రక్రియను పూర్తి చేసేలా మండలాల వారీగా కార్యాచరణ రూపొందించుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. రోజువారీ పురోగతిని ఆన్ లైన్‌లో ఎప్పటికప్పుడున మోదు చేయాలని సూచించారు. బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పెండింగ్‌లో ఉన్న నోటీసులను సంబంధిత ఓటర్లకు వంద శాతం అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసుల డెలివరీ అనంతరం హియరింగ్‌లను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, సంబంధిత ఫారాలను వెంటనే డిస్పోజ్ చేయాలని సూచించారు.ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఫస్ట్ డాక్యుమెంట్, సపోర్టింగ్ డాక్యుమెంట్లతో పాటు 1987కు ముందు, 2002కు ముందు, 2004 తర్వాత కాలానికి సంబంధించిన పత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన పత్రాలను నిబంధనల మేరకు రిటర్నింగ్ అధికారికి పంపాలని, పత్రాల పరిశీలనలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారం-6, తొలగింపులు, అభ్యంతరాలకు సంబంధించిన ఫారం-7, సవరణలకు సంబంధిం చిన ఫారం-8 దరఖాస్తులు క్షేత్ర స్థాయి నుంచి సంబంధిత కార్యాలయాలకు సకాలంలో చేరేలా బీఎల్‌వోలు, ఏ ఈఆర్వోలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండాని బంధనల ప్రకారం వెంటనే పరిశీలించి పరిష్కరించా లని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా రూపకల్పన అత్యంత కీలకమైన ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు




ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన పేర్లను నిబంధనల ప్రకారం తొలగించేలా పారదర్శకంగా చర్యలు చే పట్టాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా, నిర్దేశిత లక్ష్యాలను ప్రతిరోజూ సాధిస్తూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తిచేయా లని అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ సమావే శంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, రెవెన్యూ అధికా రులు, తహసీల్దార్లు, ఏ ఈ ఆర్వోలు తదితరులు పా ల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా కలిసికట్టుగా సాగాలి






## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**తలమడుగు, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** గ్రామస్తులంతా ఐక్యంగా ఉన్నప్పుడే గ్రామం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో క్షేత్ర స్థాయిలో సందర్శించిన ఆయన, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలోని రైతులు పండించిన, జొన్న పంటను బయటి మార్కెట్లకు తీసు కెళ్లే శ్రమ లేకుండా, స్థానికం గానే కొనుగోలు పూర్తయ్యేలా బాధ్యత తీసుకున్న సర్పంచ్ ను, సహకరించిన గ్రామస్తు లను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్ల వంటి మౌలిక వసతులు మెరుగ్గా ఉండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గ్రా మంలో ప్రధాన సమస్యగా మారిన పెద్ద నాలా పనులకు సంబంధం చి ఇప్పటికే సంబంధిత ఎస్ఈతో మాట్లాడామని, త్వరలోనే పను లు ప్రారంభించి రెండు నెల ల వ్యవధిలో పూర్తి చేయి స్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు ప్రక్రియపై తహసీల్దార్ నుంచి నివేదికలు అందాయని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గుడి సెల్లో నివసించే అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యత ని స్తూ త్వరలోనే 'ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, సమస్యల పరిష్కారంలో ఎ క్కడైనా జాప్యం జరిగితే నేరుగా తన దృష్టికి తీసుకురా వచ్చని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపిడిఓ శంకర్, సర్పంచ్ నారాయణ రెడ్డి, ఇతర అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి చలో ఐటిడిఏ'ను విజయవంతం చేయండి

**-తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్**



**సోనాల, సెప్టెంబర్ 12( ప్రజాజ్యోతి):** గిరిజనుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెలలో 16వ తేదీన చేపట్టబోయే "ఆదివాసి చలో ఐటిడిఏ ముట్టడి కార్యక్రమాన్ని ఆదివాసీలంతా ఏకమై విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు మహిపతి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, లంబాడీలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఆదివాసీకి పోడు భూములకు వెంటనే పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 3 పునరుద్ధరణ, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగ పోస్టుల భర్తీ, అలాగే ఐటీడీఏల ద్వారా గిరిజన సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడం వంటి ప్రాథమిక హక్కుల సాధనకే ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఆదివాసీలు తమ సంస్కృతి, నేల, హక్కుల పరిరక్షణ కోసం మళ్లీ పోరాటబాట పట్టాల్సిన అవసరం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కావున ప్రతి గ్రామం నుండి గ్రామ సర్పంచ్‌లు, పటేళ్లు, యువకులు, మహిళలు మరియు గిరిజన సంఘాల నాయకులు వేలాదిగా తరలివచ్చి ఈ చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదేరావ్, మండల స్థాయి నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గానుగ నూనె ఆరోగ్యానికి మేలు

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**తలమడుగు, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** రసాయనాలు లేకుండా పు రాతన పద్ధతిలో ఎద్దులగా నుగ ద్వారా తీసే స్వచ్ఛమైన నూనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో తోట రాణి - శ్రీధర్ దంపతులు ఏర్పాటు చేసిన 'నిధి నేచురల్ ఫార్మింగ్' ఎద్దుగా నుగ నూనె తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ప్రాసెసింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షామాట్లాడుతూ, జిల్లాలోనే తొలిసారిగా సంప్రదాయ పద్ధతిలో స్వచ్ఛమై న నూనె ఉత్పత్తిని ప్రారం భించడం అభినందనీయ మన్నారు. ప్రజారోగ్యానికి దోహదపడే ఇలాంటి సహ జసిద్ధ యూనిట్లకు ప్రభు త్వం నుంచి ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని, సబ్సి డీతో కూడిన రుణాలు సైతం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్య వసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపిడిఓ శంకర్, ఇతర అధికారులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలను సమిష్టి కృషితో విజయవంతం చేద్దాం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలుపాటించాలి
- గణపతి మండపాలన్నీ ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్, జియోట్యాగింగ్ చేయాలి
- ఉత్సవాలు పూర్తయ్యే వరకు పోలీస్ సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలి
- గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత






**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)** రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను సమిష్టి కృషి తో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వ హించేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వ హించాలని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపీఎస్ సూ చించారు. శనివారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గణపతి మండపం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ అయ్యేలా చూడాలని, మం డపాలను జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా గణపతి మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పిం చాల న్నారు. గణపతి ప్రతి ష్ఠాపన, నిమజ్జనం రోజున డీజేలు, టపాకాయలు, స్మోక్ బాంబులు, పేపర్ చల్లే యంత్రాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మ వద్దని, అనుమా నాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు అత్యవసర పరిస్థితులు మినహా సిబ్బందికి సెలవులు అడగ కుండా, పూర్తి అప్రమత్తతతో విధులు ని ర్వహించాలని తెలిపారు. రాత్రి వేళల్లో పటిష్టమైన పె ట్రోలింగ్ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలు, అసాంఘిక కార్య కలాపాలను అరికట్టాలన్నారు. గంజాయి, గుడుంబా, గ్యాంబ్లింగ్, మట్కా తదితర కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చ ర్యలు తీసుకోవాలని సూచించారు. నెలవారీ నేర సమీక్షలో జిల్లా వ్యాప్తంగా న మోదైన కేసుల దర్యాప్తు పు రోగతిని సమీక్షించిన ఎస్పీ.. సైబర్ క్రైమ్ కేసుల దర్యా ప్తును నాణ్యత ప్రమాణాలతో చేపట్టి, శాస్త్రీయ ఆధా రాలతో నిందితులకు శిక్ష పడేలా పటిష్టమైన దర్యాప్తు చేయాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, ఈ-పెట్టీ కేసులపై చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. డయల్ 100/112 కాల్స్‌పై స్పందన ను సమీక్షించారు. ప్రతి పో లీసు సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, నీతి నిజాయి తీతో విధులు నిర్వహించాలని, సస్పెక్ట్, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. రహదారుల పై సంచరించే పశువులను తొలగించే లా సంబంధిత శా ఖలతో సమన్వయం చేసు కోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నెల రోజులుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధి కారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి ఎస్పీ అభినం దించారు. ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ బి. సురేందర్ రావు (ఓఎస్డీ), ఉ ట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టె ఐపీఎస్, డీఎస్పీ లు ఎల్. జీవన్ రెడ్డి, కమ తం ఇంద్రవర్ధన్, ఎం. వెంక ట నర్సయ్య, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, సైబర్ క్రైమ్, డీసీఆర్‌బీ అధికారులు, జి ల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్రలో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనాన్ని జరుపుకోవాలని ఎస్సై శ్రావణి



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** ఐక మత్యానికి ప్రతీకగా నిలిచిన వినాయక చవితి పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకొని, శోభయాత్రలో వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలని లక్ష్మణ చాంద ఎస్సై జి. సుమలత అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలో గల రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామ సర్పంచులతో పాటు వినాయక మండపాల నిర్వాహకుల తో శాంతి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయకుల నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహారాష్ట్ర నుండి వచ్చే పెద్ద డీజే లను వాడరాదన్నారు. వయోవృద్ధులు, చిన్నపిల్లలకు హృదయ రోగ బాధితులకు, ఇబ్బందులు పెట్టకుండా పెద్ద పెద్ద శబ్దాలతో కూడిన డీజేలను వాడ రాదన్నారు. ఇతరులకు ఇబ్బందులు పెట్టవద్దని విన్నవించారు. శోభాయాత్ర సమయంలో మన రాష్ట్రంలో ఉన్న చిన్న రెండు డీజేలకు సౌండ్ సిస్టంకు మాత్రమే పర్మిషన్ కల్పిస్తామన్నారు. ఎవరైనా రూల్స్‌ను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామ న్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు అన్ని విధాలుగా ప్రతి శాఖ సిబ్బంది వారికి సహాయం చేయడానికి ముందు ఉండా లన్నారు. గణేష్ మండప నిర్వాహకులకు ఎలాంటి ప్రమాదాలు వారికి జరగ కుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అవసరమైతే విద్యుత్ శాఖ వారి సహాయాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఐట్ల లక్ష్మీ సుదర్శన్,ఒడ్నాల వెంకట్, పసుపుల నరేష్, సంగం లక్ష్మి వెంకటరాజు,బూసి మహేష్, బొమ్మన గిరిజా రవి, పుప్ప సాగర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఉడుత స్వప్న భీమేష్, సునీత గంగాధర్,బుర్మముత్యం, అట్ల చిన్న రాంరెడ్డి, లక్కల వర్షా రవి, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఆడే గజేందర్



**సోనాల, సెప్టెంబర్ 12 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల కేంద్రంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందును బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆడే గజేందర్, ప్రమా దానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకా రాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్రావు పాటిల్, మహమూద్, ఆత్రం లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ ముండే, సోలంకి ప్రకాష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో తాళ్ల రవీందర్ కు సన్మానం



ఆదిలాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు, ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్12 ( ప్రజా జ్యోతి )**తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవిందర్‌ను ఆదిలాబాద్ జిల్లా పద్మశాలి సంఘం సభ్యులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ఆయనను పూల మాల, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియ జేశారు. పద్మశాలి సమాజ ఐక్యత, సంక్షేమం మరియు హక్కుల సాధన కోసం రవిందర్ నిరంతరం శ్రమిస్తున్నారని నాయకులు కొనియాడారు. భవిష్యత్తులో కూడా సమాజంలో ప్రతీ ఒక్కరి సమస్యలపై పోరాడుతూ, పద్మశాలి వర్గాల సమగ్ర అభివృద్ధికి మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో

## గుంతల రోడ్డుపై ప్రాణాలు అరచేతిలో! వర్షాకాలంలో ప్రయాణికులకు నరకయాతన

**ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారిమరమ్మతులు చేపట్టడంలో అధికారుల నిర్లక్ష్యంసీపీఎం నేత దుర్గం దినకర్:**



**సెప్టెంబర్12,సిర్పూర్ (టి) కాన్సెస్సీ ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఓ వైపు భారీ వర్షాలు.. మరోవైపు రోడ్డంతా ప్రమాదకర గుంతలు.. దీంతో వాంకిడి మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఎక్స్‌రోడ్ నుంచి తేజాపూర్, తేజిగూడ, ఘాట్‌జనగాం, కిరిడి, నవేగూడ, ఇందాని తదితర గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై అధ్వానంగా మారింది. వర్షం పడితే గుంతలు కనిపించవు.. గుంతల్లో పడితే ప్రాణాలు దక్కుతాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడి రహదారి దుస్థితి మారకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం లో రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాటి లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్నారని చెప్పారు. ఇప్పటికే ఈ రహదారి పలువురిని ఆస్పత్రులపాలు చేయగా.. గతంలో గుంతల్లో పడి ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయని దినకర్ పేర్కొన్నారు. ఫిర్యాదులు ఎన్నో.. చర్యలు శూన్యం రహదారి దుస్థితిపై పలుమార్లు జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని దినకర్ మండిపడ్డారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రహదారిపై కనీస మరమ్మతులు చేపట్టకుండా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రమాదం జరిగి ప్రాణం పోయిన తర్వాత స్పందించ డం కాదు.. ప్రమాదం జరగకముందే రహదారిని బాగుచేయాలని డిమాండ్ చేశారు. ఈ మార్గం ద్వారా స్థానిక గ్రామాల ప్రజలతో పాటు మహారాష్ట్రలోని భారీపటన్ తదితర పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులు కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తారని తెలిపారు. దీంతో రహదారిపై రద్దీ కూడా ఉంటుందని, ఇలాంటి ప్రమాదకర పరిస్థితు ల్లో ప్రయాణికుల భద్రతను గాలికొదిలేయడం సరికాదన్నారు.

**ఇకనైనా కళ్లు తెరవాలి**

ప్రజల ఇబ్బందులను, రహదారి ప్రమాదకర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీరాజ్ శాఖ అధికారులు, జిల్లా ప్రజాప్రతి నిధులు, కలెక్టర్ తక్షణమే స్పందించాలని దినకర్ కోరారు. రోడ్డుపై గుంతలు పూడ్చి తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడంలో ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం వీడి యుద్ధప్రాతిపదిక కన రహదారి మరమ్మతులు చేపట్టాలని సీపీఎం పార్టీ తరఫున కోరారు.

## అటవీ అమరవీరుల త్యా గాలు చిరస్మరణీయం

**అటవీ, వన్యప్రాణుల సంర క్షణలో వారి సేవలు స్ఫూర్తి దాయకం**

**ఆదిలాబాద్ ఎఫ్ డి ఓ ప్రతమేష్ కేశవ్ తిజారే**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెం బర్ 12, (ప్రజా జ్యోతి)** అటవీ, వన్యప్రాణుల సంర క్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఆదిలాబా ద్ డివిజన్ ఎఫ్‌డీఓ ప్రతమే ష్ కేశవ్ తిజారే అన్నారు. జాతీయ అటవీ అమరవీరు ల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శుక్రవారం ఆదిలాబాద్‌లోని మావల పార్కులో ఉన్న అటవీ అమరవీరు స్తూపం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనం గా నివాళులర్పించారు. ఎఫ్‌డీఓ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో రెండు అటవీ డివిజన్లకు చెందిన రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీ ట్ అధికారులు, ఫీల్డ్, మిని స్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి రేంజ్ పరిధిలోని ద స్నాపూర్ బీట్‌లో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన ఎఫ్‌బీఓ గౌస్ మొ యినుద్దీన్, ఇచ్చోడ రేంజ్ లో విధి నిర్వహణలో ఉండగా ముల్తానీలో దారుణ హ త్యకు గురైన మాంత్యా నా యక్ త్యాగాలను ప్రత్యేకంగా స్మరించుకున్నారు. అమ రవీరుల స్మారక స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ సిబ్బంది అంది స్తున్న సేవలు ఎంతో కీలకమని ఎఫ్‌డీఓ పేర్కొన్నారు. అమర వీరుల ధైర్యం, అంకితభావం, విధి నిర్వహణ పట్ల నిబద్ధత ప్రస్తు త అటవీ సిబ్బందికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

## వినాయకులను అర్ధరాత్రి సమయం వరకు నిమజ్జనం చేయాలని వడ్యాల్ గ్రామస్తుల తీర్మానం



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని మండలంలోని వడ్యాల్ గ్రామంలో శనివారం రోజున గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామ విడిసి సభ్యులు, గ్రామస్తులు వినాయకులను అర్ధరాత్రి సమయం వరకు నిమజ్జనం చేయాలని తీర్మానం చేశారు. వినాయక కమిటీ నిర్వాహకులు ఈ నిబంధనను తప్పకుండా పాటించాలని, శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీసులు చెప్పిన నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని విడిసి ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణంలో ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

**హసన్‌పర్తి :** హసన్‌పర్తి పరిధిలోని ఎస్సార్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. ఇనుపరాడ్డు తలకు గుచ్చుకోవడంతో జార్ఖండ్‌కు చెందిన కార్మికుడు పప్పు కుమార్ (31) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు హసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.జార్ఖండ్ రాష్ట్రం లాతేహార్ జిల్లా మురుపు ప్రాంతం బాలుగాడి గ్రామానికి చెందిన పప్పు కుమార్ తన సోదరుడు గుడ్డు భుయ్య (38), తోటి మేస్త్రీ ప్రదీప్‌తో కలిసి ఉపాధి కోసం వరంగల్‌కు వచ్చాడు. ఎస్సార్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణంలో ఇనుపరాడ్లను వంచే పనులు చేస్తున్నాడు. ఈ నెల 9న ఉదయం 7.30 గంటల సమయంలో భవనంలోని నాలుగో అంతస్తు నుంచి కిందకు, కింది నుంచి పైకి ఇనుపరాడ్లను తరలిస్తుండగా ఓ రాడ్ ప్రమాదవశాత్తు నాలుగో అంతస్తు నుంచి కిందపడి పప్పు కుమార్ తలకు బలంగా గుచ్చుకుంది. తీవ్రంగా గాయపడిన అతడిని వెంటనే అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 10న రాత్రి 10.18 గంటలకు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనపై మృతుడి సోదరుడు గుడ్డు భుయ్య శనివారం హసన్‌పర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.

## ఎన్నికల ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు సెప్టెంబర్ 14లోపు సమర్పించాలి

**జనగామ :** జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జనగామ ఆదేశానుసారం, జిల్లా ఉపాధి కల్పనాధికారి, జనగామ స ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ సభ్యుల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా నియమించడమైనదని,

## పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుదాం

-సంత్ లింభాజీ మహారాజ్



**బోథ్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)**ప్రకృతి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని లింభాజీ మహారాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని శిఖర్ కైలాస్ టేకిడి గోశాల వద్ద ప్రతి సంవత్సరం గణపతి ఉత్సవాలు శ్రీ సంత్ లింభాజీ మహారాజ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. రసాయన గణపతుల తో పోటీ పడుతున్న సమాజానికి ఒక సందేశము ఇవ్వాలన్న సంకల్పముతో ఆది నుంచి మట్టితో చేసిన బొజ్జ గణపయ్యను నిష్ఠతో పూజలు చేస్తున్నట్లు తెలిపారు. విఘ్నాలను తొలగించి విజయాలను ప్రసాదించాలని కోరారు. ఎత్తులతో పోటీ పడకుండా భక్తిలో పోటీ పడి ఆదర్శంగా నిలువాలని భక్తులు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలని సంత్ లింభాజీ మహారాజ్, సూచించారు.

## కుప్టి బ్రిడ్జి వద్ద మరో రోడ్డు ప్రమాదం: రాంగ్ రూటే శాపం!




**నేరడిగొండ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** నేషనల్ హైవే-44 జాతీయ రహదారిపై నేరడిగొండ మండలం కుప్టి బస్టాండ్, బ్రిడ్జి పరిసర ప్రాంతాలు నిత్య ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. శనివారం ఆదిలాబాద్ నుండి నిర్మల్ వైపు వెళ్తున్న ఒక కారు డ్రైవర్ బాధ్యతారాహిత్యంగా రాంగ్ రూట్‌లో వెళ్లడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సాక్షుల కథనం ప్రకారం.. ఎదురుగా రాంగ్ రూట్‌లో వస్తున్న కారును తప్పించేందుకు ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఐచర్ వాహన డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. అదే సమయంలో ఐచర్ వెనుకాలే వేగంగా వస్తున్న మహీంద్రా మ్యాక్స్ పికప్ (బొలెరో) డ్రైవర్ కూడా బ్రేక్ వేసినప్పటికీ, తీవ్ర వేగం కారణంగా ఐచర్‌ను వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి పికప్ వాహనం ముందు భాగం ఐచర్‌లో తీవ్రంగా ఇరుక్కుపోయింది.సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని, క్రేన్ సహాయంతో బొలెరో వాహనాన్ని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

**స్పందించని అధికారులు.. స్థానికుల ఆగ్రహం:**

కుప్టి బ్రిడ్జ్ ఏరియాలో సరైన హెచ్చరిక బోర్డులు, సూచికలు లేకపోవడం, వాహనాలు అడ్డదిడ్డంగా రాంగ్ రూట్‌లో వెళ్లడం వల్లే నిత్యం ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు హైవే అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లు, రేడియం సూచిక బోర్డులు ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తాం

**-అలపాటి అచ్యుతానంద్ రెడ్డి**



**బోథ్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీని బోథ్ మండలంలో గ్రామస్థాయి నుంచి మరింత బలో పేతం చేయడంతో పాటు, పార్టీ కార్య క్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో నూతన మండల కమిటీలను ఏర్పాటు చేసినట్లు బోథ్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అలపాటి అచ్యుతానంద్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మండల కాంగ్రెస్ కన్వీనర్ మెరుగు భోజన్న సమన్వయం తో నియామకాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్ మార్గదర్శకాల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అలపాటి అచ్యుతానంద్ రెడ్డి మాట్లాడుతూ తనకు మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞత లు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. నూతనంగా నియమితులైన నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ బోథ్ మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పేర్కొన్నారు.

## ఆదివాసి హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**--తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్**



**నేరడిగొండ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యమై పోరాటాలకు సిద్ధం కావాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతిఅరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీం విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీలఆత్మగౌరవ పోరాటంలో భాగంగా సెప్టెంబర్ 16న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట భారీ 'ఆదివాసి మార్చ్' నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నేరడిగొండ మండల ఆదివాసి తుడుం దెబ్బ, ఆదివాసి విద్యార్థి సంఘం, రాయి సెంటర్ పటేళ్లు, 9 తెగల ఆదివాసి ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహా మార్చ్‌ను దిగ్విజయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్కా బాపూరావు, రాష్ట్ర కార్యదర్శి కడప నగేష్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు దాదేరావ్, నేరడిగొండ మండల ఆదివాసి సర్పంచులు, విద్యార్థి నాయకులు, వివిధ గ్రామాల ఆదివాసి పెద్దలు ఉన్నారు.

# కార్మికుడి ప్రాణం కంటే ఏదీ ముఖ్యం కాదు

## సింగరేణి భద్రతా ప్రమాణాలపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ గట్టి హెచ్చరిక

**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రాణాలతో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రామగుండం పరిధిలోని సింగరేణి 11 ఇంక్లైన్ ఆర్జీ-1లో ఇటీవల జరిగిన ప్రమాదంలో ఓ కార్మికుడి మోకాలికి గాయం కావడంతో ఆరు కుట్లు పడిన ఘటనను ప్రస్తావించిన ఎంపీ.. అదృష్టవశాత్తూ ఈసారి పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. చిన్న ప్రమాదంగా భావించి నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. "ఈరోజు ఆ కార్మికుడు ఆరు కుట్లతో బయటపడ్డాడు.. రేపు అదే పరిస్థితి ప్రాణాపాయంగా మారకూడదు. కార్మికుడి ప్రాణం కంటే ఏదీ ముఖ్యం కాదు" అని ఎంపీ స్పష్టం చేశారు. కూలిపోయే ప్రమాదం ఉన్న ప్రాంతాలు, ప్రాణహాని ఉన్న భూగర్భ ప్రాంతాల్లో భద్రతా చర్యలను అత్యంత కఠినంగా అమలు చేయాలని కోరారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో దాన్ని ఉత్పత్తి పెంపునకు మాత్రమే కాకుండా కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు ప్రాథమికంగా వినియోగించాలని సూచించారు. ఇటీవల బెల్లంపల్లిలో జరిగిన ప్రమాదాన్ని కూడా ప్రస్తావిస్తూ వరుస ప్రమాదాలను నివారించేందుకు సింగరేణి యాజమాన్యం భద్రతా వ్యవస్థపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**ఉత్తర తెలంగాణ రైల్వే హక్కును సాధించాలి**

**హైదరాబాద్--సికింద్రాబాద్ కనెక్టివిటీ పెంచాలని రైల్వే బోర్డుకు విజ్ఞప్తి**



ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్, సికింద్రాబాద్‌తో మెరుగైన రైలు కనెక్టివిటీ కల్పించాల్సిన బాధ్యత రైల్వే శాఖపై ఉందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. సిర్పూర్ కాగజ్‌నగర్--సికింద్రాబాద్/ హైదరాబాద్ మధ్య అదనపు రైళ్ల కోసం తాను పలుమార్లు విజ్ఞప్తి చేశానని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌ను కలిసి ఈ ప్రాంత ప్రజల అవసరాల ను వివరించినట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణ నుంచి రైల్వేకు భారీ స్థాయిలో ఫ్రైట్ ఆదాయం వస్తున్నప్పటికీ అదే స్థాయిలో ప్రయాణికుల రైలు సౌకర్యాలు లేకపోవడం అన్యాయమన్నారు. "రైల్వేకు ఆదాయం అందించే ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ ఎందుకు ఉండకూడదు? ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందో, ప్రజల అవసరం ఎక్కడ ఉందో రైల్వే బోర్డు అవసరాల ప్రాతిపదికన అధ్యయనం చేయాలి" అని డిమాండ్ చేశారు. ఇటీవల నిర్వహించిన టెస్ట్ రన్, పండుగల సందర్భంగా ప్రకటించిన ప్రత్యేక రైళ్లను స్వాగతించిన ఎంపీ.. సిర్పూర్ కాగజ్‌నగర్--హైదరాబాద్/సికింద్రాబాద్ కనెక్టివిటీని శాశ్వతంగా బలోపేతం చేసే దిశగా రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.

**రూ.50 లక్షలు సిద్ధం.. సింగరేణి స్థలం ఇవ్వాలి**

**అంబేద్కర్ భవనానికి వెంటనే భూమి కేటాయించాలి**

అంబేద్కర్ భవన నిర్మాణం కోసం తన ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి సుమారు రూ.50 లక్షలు ఇప్పటికే కేటాయించామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ అంశంపై కలెక్టర్ స్థాయి నుంచి కూడా సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి వెళ్లినప్పటికీ స్థల కేటాయింపులో జాప్యం జరుగుతోందని అన్నారు. "నిధులు నేను ఇప్పటికే కేటాయించాను. కలెక్టర్ కూడా ఫాలోఅప్ చేస్తున్నారు. ఇక సింగరేణి యాజమాన్యం ఆలస్యం చేయకుండా వెంటనే స్థలం కేటాయించి అంబేద్కర్ భవన నిర్మాణానికి మార్గం సుగమం చేయాలి" అని స్పష్టం చేశారు. కార్మికుల భద్రత విషయంలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవడం, ఉత్తర తెలంగాణకు మెరుగైన రైలు కనెక్టివిటీ కల్పించడం, అంబేద్కర్ భవనానికి తక్షణమే స్థలం కేటాయించడం వంటి మూడు అంశాలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

# ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలో అధిక లాభాలు







## డ్రోన్ పిచికారీతో సమయం, సాగు ఖర్చు ఆదా

## పల్సి (కె)లో డిజిటల్ క్రాప్ సర్వే, డ్రోన్ స్ప్రేయింగ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా


**తలమడుగు, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)** ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని వ్యవసాయంలో వి స్తృతంగా వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను త గ్గించడంతోపాటు సమయం ఆదా చేసి రైతులు అధిక లా భాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శు క్రవారం తలమడుగు మండలం పల్సి (కె) గ్రామం లో పర్యటించిన ఆయన డి జిటల్ క్రాప్ సర్వే, డ్రోన్ ద్వా రా పత్తి చేనులో పురుగు మందుల పిచికారీని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామానికి చేరుకున్న కలెక్ట ర్‌కు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం హనుమాన్, విఠలేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు ఘన్‌శ్యామ్ పత్తి చేనులో డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారీ చేసే విధానాన్ని కలెక్టర్ పరి శీలించి, దాని వినియోగం, ప్రయోజనాలపై అధికారు లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిసర పొలాల్లో వాలంటీర్ నిర్వహిస్తు న్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రి యను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిష త్ ప్రాథమిక పాఠశాలలో ని ర్వహించిన గ్రామస్థుల స మావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, నిరుద్యోగ యు వతకు స్వయం ఉపాధి క ల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామంలోని మౌలిక వసతుల సమస్యల ను దశలవారీగా పరిష్కరి స్తామని తెలిపారు. గ్రామా నికి బస్సు సౌకర్యం కల్పించే విషయమై ఇప్పటికే ఆర్టీసీ డీఎంతో మాట్లాడినట్లు చె ప్పారు. పల్సి (కె) నుంచి తాండా వరకు రహదారి మంజూరైందని, దోర్లి రహదారి సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని ఐటీడీఏ ద్వారా త్వరలో పూర్తి చేస్తామని భ రోసా ఇచ్చారు.వర్షాభావ పరిస్థితులను అధిగమించి రైతులు ఆర్థికంగా నిలదొ క్కుకునేందుకు సమీకృత వ్యవసాయ విధానాలను అవలంబించాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ పథకం కింద ఫాంపాండ్లు ని ర్మించుకుంటే రెండో పంట సాగుకు అవకాశం ఉంటుం దని తెలిపారు. ఇప్పటికే ఉన్న ఫాంపాండ్లను బలోపే తం చేసేందుకు అవసరమై న నిధులు మంజూరు చేస్తా మని చెప్పారు. ఫాంపాండ్ల తోపాటు పశువుల షెడ్లు, వర్మీ కంపోస్ట్ యూనిట్లు ఏ ర్పాటు చేసుకుని ప్రకృతి వ్యవసాయం చేపట్టే రైతుల ను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని పేర్కొన్నా రు. నిరుద్యోగ యువత అందు బాటులో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో తొలిసారిగా పల్సి (కె) గ్రా మానికి చెందిన ఇద్దరు యు వకులకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇప్పించి, సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.లక్ష మార్జిన్ మ నీతోపాటు రాయితీపై బ్యాం కు రుణం అందించినట్లు తె లిపారు. భవిష్యత్తులో మరిం త మంది యువతకు డ్రోన్ స్ప్రేయింగ్‌లో ఉచిత శిక్షణ అందిస్తామని వెల్లడించారు. పోలీస్ ఉద్యోగాల కోసం స న్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ఆదిలాబాద్‌లోని స్టడీ సర్కిల్ ద్వారా 100 మం ది కానిస్టేబుల్, మరో 100 మంది ఎస్ఐ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్న ట్లు తెలిపారు.అనంతరం పాఠశాల ఆవరణలో ఏ ర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను కలెక్టర్ పరిశీలించి, దాని నిర్వహణపై సిబ్బందిని అభి నందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అ ధికారి బి. రవీందర్ సింగ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్ప ల్ కుమార్, కేవీకే సీనియర్ సైంటిస్ట్ డా. ఎన్. రామగో పాల్ వర్మ, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ నైతం చిన్ను, వ్యవ సాయ శాఖ సాంకేతిక అధి కారులు విశ్వామిత్ర వెండి, విశ్వనాథ్, కేవీకే శాస్త్రవేత్తలు డా. రఘువీర్, డా. ఎం. సురేష్, మండల వ్యవసాయ అధికారి ఎం ప్రమోద్ రెడ్డి, గ్రామస్థులు, డ్రోన్ ఆప రేటర్లు, సాంకేతిక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలో బెంగాలీ సంస్కృతిని పరిరక్షించడానికి బెంగాలీ మధ్యమం ద్వారా ఒక గంట ఆన్ లైన్ లో ఉచిత బోధన

బెంగాలీ భాష మాట్లాడుతూ చదవలేని వ్రాయలేని అనేకమంది కోసం గత 8 సంవత్సరాల నుండి ఈ ఉచిత విద్య బోధన కార్యక్రమం నిర్వహిస్తున్న

వయసు పరిమితి లేదు. మహిళలు పురుషులు ఎంత వయస్సు ఉన్నా బెంగాలీ భాష నేర్చుకోవచ్చు:

ఉచిత విద్య సేవ ద్వారా చాలామందికి చదువ గలిగే,వ్రాయగలిగే స్థాయికి చేర్చాను ప్రభుత్వ ఉన్నత పాఠశాల రవీంద్ర నగర్ నెంబర్:2, స్కూల్ అసిస్టెంట్ రతన్ గాయన్:



**సెప్టెంబర్12,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి బికబీర్ అహ్మద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ కు చెందిన రవీంద్ర నగర్ నంబర్-2 ప్రభుత్వ ఉన్నత పాఠ శాల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు రతన్ గాయన్ పత్రిక ప్రకటన లో వెల్లడించారు. భారతదేశంలో బెంగాలీ సంస్కృతిని పరిరక్షించడానికి బెంగాలీ మాధ్యమం ద్వారా ఒక గంట ఆన్ లైన్ లో ఉచిత ఉచిత బోధన నిర్వహిస్తున్నా నని తెలిపారు. బెంగాలీ భాష మాట్లాడుతూ చదివాలేని వ్రాయలేని అనేకమంది కోసం గత 8 సంవత్సరాల నుండి ఈ ఉచిత బోధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బెంగాలీ భాష నేర్చుకోవడానికి వయసు పరిమితి లేదని మహిళలు పురుషులు ఎంత వయసు వారు ఉన్న బెంగాలీ భాష నేర్చుకోవచ్చునని తెలిపారు.ఉచిత విద్య సేవ ద్వారా చాలా మందికి చదువగలిగే వ్రాయగలిగే స్థాయికి చేర్చానని స్కూల్ అసిస్టెంట్ టీచర్ రతన్ గాయన్ తెలిపారు. అనంతరం గురువు రతన్ గాయన్ మాట్లాడుతూ....నిఖిల భారత బంగ సాహిత్య సమ్మిలన్ తెలంగాణ రాష్ట్రంలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ లో ఈ రోజు భారీ వర్షం ఉన్నప్పటికీ ఈ ఉచిత విద్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు.. భారతదేశం లో బెంగాలీ సంస్కృతిని పరిరక్షించడానికి ప్రారంభించబడిన బెంగాలీ మాధ్యమ ఉచిత విద్య సేవ ఉద్యమం మొత్తం భారతదేశంలో పాకాలని ఆశ భావం వ్యక్తం చేశారు.తద్వారా బెంగాలీ భాష నేర్చుకోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బెంగాలీ భాష మాట్లాడగలిగినా చదవలేని, వ్రాయలేని అనేక మంది వ్యక్తులు నేడు బెంగాలీ చదవగలిగే, వ్రాయగలిగే స్థాయికి వచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు.బెంగాలీ భాష నేర్చుకోవాలనుకునే ప్రతి ఒక్కరూ రవీంద్ర నగర్ నెంబర్:2 ఉన్నత పాఠ శాల స్కూల్ అసిస్టెంట్ రతన్ గాయన్ తనను సంప్రదించా లని ప్రతి ఒక్కరిని కోరారు. ఏమైనా సలహాలు సందేహాలు,ఉంటే 95816 392 12 చరవాణి నంబర్ కు మాట్లాడాలని తెలిపారు.

## జె.రవీందర్ మృతి కార్మిక లోకానికి తీరని లోటు

జె.రవీందర్ మృతి కార్మిక లోకానికి తీరని లోటు.

ఆదివారం సింగరేణి కమ్యూనిటీ హాల్లో సంతాప సభ.

**మందమర్రి, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి ):** మందమర్రి రాజకీయ, కార్మిక రంగాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె.రవీందర్ అకాల మరణం పార్టీ శ్రేణులను, కార్మికులను, ప్రజలను తీవ్రంగా కలిచివేసిందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.మందమర్రి ప్రెస్ క్లబ్లో శనివారం నిర్వ హించిన మీడియా సమావేశంలో నాయకులు మేడిపల్లి సంపత్, బండారు సూరిబాబు, ఓ.రాజశేఖర్, ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాటి టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం చేయడంలో జె. రవీందర్ ముఖ్య పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) వ్యవస్థాపక సభ్యుడిగా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. పేదలు, కార్మికులు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎలాంటి సంకోచం లేకుండా నేరుగా జె. రవీందర్‌ను కలిసేవారని నాయకులు తెలిపారు. ఇతరుల కష్టాలను తన కష్టాలుగా భావించి అండగా నిలిచే స్వభావం ఆయనదని అన్నారు. కుల,మత, రాజకీయ భేదాలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ, అవసరమైన సమయంలో సహాయం చేయడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. అందుకే ఆయనకు అన్ని వర్గాల్లో మంచి పరిచయాలు, అభిమానులు ఏర్పడ్డారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు జె.



రవీందర్ ఐదో రోజు సంతాప సభను ఆదివారం ఉదయం 10 గంటలకు మందమర్రి సింగరేణి కమ్యూనిటీ హాల్లో నిర్వహించను న్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. రాజకీయాల కు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాలు, వర్తక సంఘాలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జె. రవీందర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించాలని కోరారు. మంచిర్యాల జిల్లా నలుమూలల నుండి పార్టీ అభిమానులు, కోల్ బెల్ట్ వ్యాప్తంగా యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు రానున్నట్లు తెలిపారు. అందరితో మమేకమైన నాయకుడికి ఘన నివాళిగా జరిగే ఈ సంతాప సభకు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన సేవలను స్మరించుకోవాలని నాయకులు కోరారు. ఈ సమావేశంలో బోరిగం వెంకటేష్, ఎమ్ ఈశ్వర్, బత్తుల శ్రీనివాస్, కనకం రవీందర్, బెల్లం అశోక్, మేడిపల్లి మల్లేష్, తదితరులు పాలుగోన్నారు.

## రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరుతో కోట్లాది రూపాయల మోసం

ఇద్దరు అరెస్ట్, రిమాండ్ అధిక లాభాలు వస్తాయని నమ్మించి డబ్బులు వసూలు

16 మంది నుంచి సుమారు రూ.13.31 కోట్ల వరకు సేకరించినట్లు విచారణలో వెల్లడి, మరింత దర్యాప్తు కొన సాగుతుంది

ప్రధాన నిందితులు ఇద్దరు అరెస్ట్, రిమాండ్, ముగ్గురిపై కేసు, ఒకరు పరారీలో బ్యాంకు ఖాతాల ద్వారా నగదు బదిలీలపై దర్యాప్తు కొనసాగింపు

నిందితుల వద్ద నుండి ఒక 2 వాహనాలు స్వాధీనం పలు స్థలాల డాక్యుమెంట్లు స్వాధీనం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)** రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరుతో కోట్లాది రూపాయ లు మోసం మోసం చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిలో ఎ-1: బండారి రాకేష్ (30) పోచన్న, నివాసం మోచిగల్లి, ఆదిలాబాద్, ఎ-2: కుంటవార్ అచ్యుత్ రెడ్డి(53), చంద్రకాంత్ రెడ్డి, స్వస్థలం: సంగిడి గ్రామం,బేలా మండ లం, ప్రస్తుతం ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ, ఆది లాబాద్‌లను అరెస్ట్ చేయగా ఎ-3: కుంటవార్ చంద్ర కాంత్ రెడ్డి, స్వస్థలం సంగిడి గ్రామం, బేలా మండలం, ప్రస్తుతం ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ, ఆదిలాబాద్.పరారీలో ఉన్నాడని తెలిపారు.రూ.13.31 కోట్ల మొత్తం నిందితుడి విచారణలో వెల్లడైన 16 మంది పేర్లకు సంబం ధించిన మొత్తాల ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. తదుపరి దర్యాప్తులో లావాదేవీలను ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. 09.09. 2026న శాంతినగర్‌కు చెందిన సాయిని ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫి ర్యాదు మేరకు చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేప ట్టారు. ఫిర్యాదుదారుడి నుంచి రియల్ ఎస్టేట్ పెట్టుబడి పేరుతో విడతల వారీగా రూ.1.40 కోట్లు బ్యాంకు ఖాతాల ద్వారా, అదనంగా రూ. 30 లక్షలు నగదు తీసు కున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కొంత మొత్తాన్ని లాభంగా తిరిగి ఇచ్చి, మిగిలిన మొత్తంపై కాలయాపన చేయడంతో మోసం జరిగినట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు.దర్యాప్తులో భాగంగా నిందితు డు బండారి రాకే ష్‌ను విచారించగా, కుంటవార్ అచ్యుత్ రెడ్డితో కలిసి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో ప్రజలను నమ్మించి డబ్బులు వ సూలు చేయడా నికి కుట్ర పన్నినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. తమకు తెలిసిన వ్యక్తులకు రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభా లు వస్తాయని నమ్మించి ఫోన్ పే, గూగుల్ పే, బ్యాంకు ఖాతాలు,




నగదు రూపంలో డబ్బులు స్వీ కరించినట్లు విచారణలో వెల్లడైం ది.ఇప్పటివరకు 16 మంది, ఇతరుల నుంచి సుమారు రూ.13.31 కోట్ల వరకు డబ్బులు సేకరించినట్లు విచారణలో వెల్లడైంది. నింది తుడు తనకు, తన భార్య కు సంబంధించిన ఖాతాల నుంచి అచ్యుత్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులకు సం బంధించిన పలు బ్యాంకు ఖా తాలకు డబ్బులు బదిలీ చేసినట్లు గుర్తించారు. సం బంధిత బ్యాంకు లావాదేవీ లు, ఖాతాల వివరాలపై పో లీసులు దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో11.09.2026న విశ్వసనీయ సమాచారం మేరకు సిసి ఐ క్రాస్ రోడ్ వద్ద బండారి రాకేష్, కుంట వార్ అచ్యుత్ రెడ్డిలను పో లీసులు అదుపులోకి తీసు కుని విచారిం చారు. విచార ణలో కీలక వివరాలు వెలు గులోకి రావడంతో అరెస్టు ప్రక్రియను పూర్తిచేశారు. మరో నిందితుడు కుంటవా ర్ చంద్రకాంత్ రెడ్డి పరారీలో ఉన్నట్లు, అతని కోసం గా లింపు చర్యలు కొనసాగుతు న్నట్లు ఎస్పీ తెలిపారు. వి చారణలో భాగంగా వీరి వద్ద నుండి రెండు వాహనాలు (ఫార్చునర్, థార్) స్వాధీనం చేసుకున్నట్లు, అదే విధంగా పట్టణంలో ఖరీదైన ప్లాట్లు, స్థలాల డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకు న్నట్లు వివరించారు. వీటిని జప్తు చేసి కోర్టుకు అందజేయడం జరుగు తుందని తెలిపారు.ప్రజలు అధిక లాభాల ఆశ చూపే వ్యక్తుల మాట లను నమ్మి భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టకుండా, పెట్టుబడి సం స్థలు, వ్యక్తులు, లావాదే వీల వివరాలను పూర్తిగా ప రిశీలించాలని జిల్లా ఎస్పీ సూచించారు. అనుమానా స్పద ఆర్థిక లావాదేవీలు లేదా మోసం జరిగినట్లు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.